# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 182 శుక్రవారం 13- 03 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## అధికారులు మీ తీరు

# మార్చుకోవాలి

**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కలెక్టర్ల సమావేశంలో ఫారెస్ట్ అధికారులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. అభయారణ్యం పేరుతో అభివృద్ధి పనులు ఆపడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాలకు కూడా అడ్డంకులు సృష్టించడం తగదని పేర్కొన్నారు. పాపికొండల ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం, బోర్‌వెల్స్‌కు అనుమతులు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆమోదించిన ఇళ్లకు కూడా ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వకపోవడమేంటని ప్రశ్నించారు. గిరిజనులకు నీరు, రహదారి, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. అటవి అధికారుల తీరు మార్చుకోవాలి..

ఇప్పటికే ఉన్న రహదారిపై గ్రావెల్ లేదా మెటల్ వేయడానికి అభ్యంతరం చెప్పడమేంటనీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. అధికారుల వ్యవహార శైలిపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయంటూ హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా మారాలని అన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు లేదా



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తెలియజేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు కలెక్టర్, డీఎఫ్‌వో కలిసి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుకుం జారీ చేశారు. అభివృద్ధి పనులు ఆగిపోకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



## గ్యాస్ సంక్షోభం..

### ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్

**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభం ముదురుతోంది. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్ అవుతున్నాయని ఆయిల్ కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్, వాట్సాప్ లు బుకింగ్ పని చేయడం లేదు. అప్పుడప్పుడు భారత్, గ్యాస్ ఐవీఆర్ఎస్, వాట్సాప్ బుకింగ్‌లు పని చేయట్లేదు. దీనితో గ్యాస్ డీలర్ల వద్దకు వినియోగదారులు పరుగులు తీస్తున్నారు. ఏపీలో కోటి 55 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. బ్యాక్ లాగ్ తగ్గించుకునేందుకు ఆయిల్ కంపెనీలు ఇలా చేస్తున్నాయని వినియోగదారులు తెలిపారు. వినియోగదారుల మొబైల్‌కు ఓటీపీ వస్తేనే డెలివరీ ఇవ్వాలని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లపై ఆయా కంపెనీ లు ఆంక్షలు విధించాయి. గ్యాస్ దుర్వినియోగం గాకుండా వినియోగదారుల మొబైల్ నుంచి ఓటీపీ తీసుకుంటున్నామని ఆయిల్ కంపెనీల అధికారులు చెబుతు న్నారు.

2 లో



## ఏపీకి మరో పరిశ్రమ..

### శంకుస్థాపన చేసిన లోకేశ్

**నెల్లూరు, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ వల్ల స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ పరిశ్రమకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరం ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుర్తు చేశారు.ఒక వైపు రక్షణ శాఖకు సంబంధించినవి తయారు చేస్తూ.. మరో వైపు మత్స్యకారులకు ఈ సంస్థ సహకారం అందిస్తుందని చెప్పారు. స్వల్ప ఖర్చుతో కూడిన శ్రమతో అధిక ఆదాయం పొందేలా ఈ పరిశ్రమ పని చేస్తుందన్నారు. మత్స్యకారులు చాలా క్రమశిక్షణతో ఉంటారని వివరించారు. గతంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలో ఈ గ్రామ ప్రజలు రహదారులను అలంకరించి స్వాగతం పలికారని.. ఇది తన జీవితంలో మరిచిపోలేనని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.ఇక ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారు ఉందన్నారు. నమో.. అంటే నారా చంద్రబాబు, మోదీ అని అభివర్ణించారు. చంద్రబాబు విజనరీ.. హైదరాబాద్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని వివరించారు. అందుకే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని చెప్పారు. ఇదే సమావేశంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అద్భుతమైన పరిశ్రమ నెల్లూరు జిల్లాకు రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కంపెనీ ఎండీ నికుంజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో ఇంధన కొరత లేదు..

### లోక్‌సభలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్



**న్యూఢిల్లీ, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇండియాలో ఇంధన కొరత లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన సరఫరాలో ఎలాంటి కొరత లేదని చెప్పారు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజలు ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ లభ్యతపై ఆందోళన నెలకొనడంతో కేంద్ర మంత్రి లోక్‌సభలో మాట్లాడారు. 'ఆధునిక ఇంధన చరిత్రలో ప్రపంచం ఇలాంటి క్లిష్ట సమయాన్ని మునుపెన్నడూ ఎదుర్కోలేదు. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం సురక్షితమైన సరఫరాలను సమకూర్చుకుంది. హర్మూజ్ సంక్షోభంతో భారత్‌కు సంబంధం లేదు. హర్మూజ్ జలసంధి భారత్‌కు తెరిచారు. ప్రధానమంత్రి చర్చలతో పరిస్థితులు సర్దుకుంటున్నాయి' అని హర్దీప్ సింగ్ తెలిపారు. ఎలాంటి సంక్షోభం తలెత్తినా ఎదుర్కునేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందని చెప్పారు.ఎల్ఎన్‌జీ కార్గోలు ప్రతిరోజూ వస్తున్నాయి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి వివరించారు. సిలిండర్ల సరఫరాలో ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. సిలిండర్ బుకింగ్‌కు నగరాల్లో 25 రోజుల వ్యవధి, గ్రామాల్లో 45 రోజుల వ్యవధి అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎల్ఎన్‌జీ కార్గోలు దాదాపు ప్రతిరోజూ ప్రత్యామ్నాయ సరఫరా రూట్లలో ఇండియాకు వస్తున్నాయని

2 లో



## గ్యాస్ కొరతతో

### దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్, అమెరికా – ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. గురువారం లోక్‌సభలో దేశంలో వంట గ్యాస్ కొరతపై రాహుల్ గాంధీ ప్రసంగించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా – ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు

2 లో

## విషాదం..

### ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్య..

**మహబూబ్ నగర్, మార్చి 12:** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఇద్దరు కూతుళ్లను బావిలో తోసిన తల్లి అనంత రం తానూ ఆత్మహత్యకు పాల్పడింది. గత కొంత కాలంగా కుటుంబంలో చిన్న చిన్న గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. తీవ్ర మనస్థాపానికి గురైన జంగమ్మ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించు కున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే గురువారం ఉదయం జంగమ్మ (42) తన ఇద్దరు కూతుళ్ల, కుమారుడితో కలిసి

2 లో

## స్వదేశీ రక్షణ తయారీకి సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్ ఊతం: మంత్రి నారాయణ

**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం రాష్ట్రానికి గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే మొదటి కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న ఈ ప్రాజెక్టు భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుందని పేర్కొన్నారు. ఈరోజు



(గురువారం) నెల్లూరు జిల్లాలో

2 లో

## పిన్నెల్లి అనుచరుడు అరెస్టు

**విజయవాడ, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ హైకోర్టు అడ్వకేట్‌ను కిడ్నాప్ చేసి హింసించిన కేసులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడిని పోలీసులు అరెస్టు చేశారు. 2023 నవంబర్ 7వ తేదీన హైకోర్టు అడ్వకేట్‌ని నిర్బంధించి హింసించినట్లు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు కర్నాటి వీరభద్రరావు, కర్నాటి సతీశ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. వారికి డీఎస్పీ పల్లంరాజు, ఎస్ఐ రబ్బానీ సహకరించారు. తనపై దొంగ కేసు పెట్టి, కిడ్నాప్ చేసి చావు



భయం చూపించి ఆస్తులు రాయించుకున్నట్లు హైకోర్టు అడ్వకేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఈరోజు ఏ1గా ఉన్న కర్నాటి

2 లో

## భారత్‌లో ఇంధన కొరత లేదు.. లోక్‌సభలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్

తెలిపారు. ఒకవేళ ఘర్షణలు సుదీర్ఘకాలం కొనసాగినప్పటికీ తగినంత గ్యాస్ ఉత్పత్తి, సరఫరా ఏర్పాట్లు చేయగలిగే స్థితిలో ఇండియా ఉందని అన్నారు. గృహాలు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు.
ఎల్పీజీ ఉత్పత్తి 28 శాతం పెరిగింది
రిఫైనరీలకు తగిన ఆదేశాలు ఇవ్వడం ద్వారా గత ఐదు రోజులుగా 28 శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెరిగినట్టు హర్దీప్ సింగ్ పురి తెలిపారు. లక్షలాది భారతీయ కుటుంబాల వంటిళ్లలో ఎలాంటి కొరత లేకుండా చూసేందుకు మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, డొమిస్టిక్ సప్లయ్‌కు పూర్తి భరోసా ఉందని చెప్పారు.

## గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ

20 శాతం చమురు హోర్ముజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు.గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. రష్యా ఆయిల్‌ను కొనడానికి ఎవరి అనుమతి కావాలి? అంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చేయ్యారా? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు. భారత్ వంటి పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తన ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికిందన్నారు. ఎప్‌స్టీన్‌తో పరిచయం ఉందని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ చెప్పారని ఈ సందర్భంగా ఎంపీ రాహుల్ గాంధీ గుర్తు చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్‌ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు. అంతలో సభలోని హర్దీప్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. హర్దీప్‌సింగ్ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. అంతే కాకుండా ఎప్‌స్టీన్ అంటూ సభలో విపక్ష పార్టీల సభ్యులు బిగ్గరగా నినాదాలు చేశారు. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

## పిన్నెల్లి అనుచరుడు అరెస్టు

వీరభద్రరావుని విజయవాడ పటమట పోలీసు లు అరెస్టు చేశారు. ఇప్పటికే డీఎస్పీ పల్లంరాజు, ఎస్ఐ రబ్బానీ సస్పెన్షన్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు కర్నాటి వీరభద్రరావు, కర్నాటి సతీశ్‌లను కూడా అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. వీరభద్రరావును అరెస్ట్ చేశారు. సతీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## స్వదేశీ రక్షణ తయారీకి సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్ ఊతం: మంత్రి నారాయణ

మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు సముద్ర సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు దారి తీస్తూ, మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఊతమివ్వనుందని తెలిపారు. తీర ప్రాంత పర్యవేక్షణ, భద్రత, రక్షణ సిద్ధతను మరింత బలపరచడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని చెప్పుకొచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నెల్లూరు జిల్లా జువ్వలదిన్నేకు తీసుకురావటంలో కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు.

## టీటీడీ ఛైర్మన్ కనబడడం లేదు



తిరుపతి: వైసీపీ నేతలు తెగబడ్డారు.తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ముందే ఛైర్మన్ బీఆర్ నాయుడు కనిపించడం లేదంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. బుధవారం మధ్యాహ్నం వైసీపీ నేతలు అజయ్‌కుమార్, వంశీ, పసుపులేటి సురేష్, వాసుదేవ యాదవ్, అమర్నాథరెడ్డి, నల్లాని బాబు, అరుణ్‌కుమార్ తదితరులు టీటీడీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బీఆర్ నాయుడు బొమ్మతో ఉన్న ఒక ఫ్లెక్సీని ప్రహరీ గోడ గ్రిల్లుకు తగిలించారు. ఇందులో ఛైర్మన్ కనపడడం లేదని వుంది. వైసీపీ నేతలు గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేశారు. ఇంత వ్యవహారం జరుగుతున్నా టీటీడీ సిబ్బంది ఎవరూ గమనించలేదు. ఆ తర్వాత తేరుకున్న టీటీడీ విజిలెన్స్ అ?ధికారులు ఫ్లెక్సీని తొలగించారు.ఫ్లెక్సీ ఏర్పాటుపై తిరుపతి పోలీసులకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకుడు కరుణాకరరెడ్డి ప్రోద్బలంమీదే ఆ పార్టీ నాయకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని, కాబట్టి ప్రధానంగా ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ కక్షసాధింపు ధోరణితో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తిపై, అలాగే కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి కేంద్రంగా ఉన్న ధార్మిక సంస్థపై అసత్య ప్రచారం చేయడం దారుణమన్నారు.

## గ్యాస్ సంక్షోభం.. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్

రోజు వారి బుకింగ్‌ల కంటే నిన్న(బుధవారం) ఒక్కరోజే మూడు రెట్లు అధికంగా బుకింగ్‌లు జరిగాయని ప్రభుత్వ అధికారులు తెలిపారు. గృహ అవసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ప్యానిక్ బుకింగ్‌తోనే ఈ సమస్య వస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే కమర్షియల్ సిలెండర్ల సరఫరాను సగానికి పైగా ఆయిల్ కంపెనీలు తగ్గించాయి. హాస్టల్స్, ఆస్పత్రుల వంటి అత్యవసర సర్వీసులకే ఇవ్వాలని ఆయిల్ కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను తాము అమలు చేస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి.

## చింతపల్లిలో అటవీ అగ్ని నివారణపై అవగాహన ర్యాలీ



**అల్లూరి జిల్లా, క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** చింతపల్లి: చింతపల్లి అటవీశాఖ డివిజనల్ అధికారి, రేంజ్ అధికారుల ఆదేశాల మేరకు అటవీశాఖ సిబ్బంది చింతపల్లిలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. "అడవిలో నిప్పు -- మానవ మనుగడకే ముప్పు" అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు నివారించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కే. జ్యోతి, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ కే. దుర్గాప్రసాద్ మరియు ఇతర అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పెనకచర్ల ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి





**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ మార్చి 12 రిపోర్టర్ సి.రాము** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పెనకచేర్ల ప్రాజెక్టు వద్దకు వెళ్లి పరిశీలించి జలవనురుల శాఖ అధికారులతో చర్చించి అనంతరం రైతులతో కలిసి పెద్దవడుగూరు కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి,మండల కన్వీనర్ నాగేశ్ రెడ్డి, ఆవులంపల్లి కేశవరెడ్డి, గంగరాజు,లక్ష్మీనారాయణ, రాజారెడ్డి,హరినాథరెడ్డి,హరికృష్ణ యాదవ్, శివ,సినా, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కావూరికి నివాళులు అర్పించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** హైదరాబాద్ లో మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ,ఆయన సోదరులు భాష్యం నవీన్



## గుంజ ఏడుకొండల కి నివాళు లర్పించిన వెన్న సినీ ఆర్టిస్టులు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు తండ్రి ఏడుకొండలు పెద్దకర్మకు గురువారం హాజరై నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మరియు మాజీ గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్, పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ నేత వెన్న సాంబశివరెడ్డి మరియు సినీ ఆర్టిస్టులు ఆనంద్ భారత్ జబర్దస్త్ ఆర్టిస్ట చిట్టిబాబు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## విషాదం.. ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్య..

దగ్గరలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. మొదట ఇద్దరు కూతుళ్లు జ్యోతి(15), శైలజ(13)ను బావిలో తోసింది. అనంతరం జంగమ్మ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, ఆమె కుమారుడు భయంతో అక్కడ నుంచి తప్పించుకొని ప్రాణాలు దక్కించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు మృతదేహాలను బావి నుంచి మృతదేహాలను వెలికి తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## సినీ ఆర్టిస్టులు చిట్టిబాబును ఆనంద్ ను కలిసిన క్రైం కౌంటర్ కోటేశ్వరరావు :





సినిమా ఆర్టిస్టులు తిలన్ ఆనంద్ భారత్ మరియు జబర్దస్త్ ఆర్టిస్ట్ చిట్టిబాబును మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు . వారు బెల్లంకొండ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు తండ్రి పెద్దకర్మకు హాజరైన సందర్భంలో కోటేశ్వరావు కలవటం జరిగింది . సినీ ఆర్టిస్టులు కలిసినందుకు కోటేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు.

క్రైం కౌంటర్ గుంటూరు

## మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్..
## ప్రజాసమస్యల పరిష్కారం కోసం చర్యలు




**విశాఖపట్నం, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం జిల్లాలో ఈరోజు(గురువారం) పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 83వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. లోకేశ్ దృష్టికి ప్రజలు పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

## అమూల్' తరహాలో డ్వాక్రా ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్!


**మల్టీ బిలియనీర్ డాలర్ల కంపెనీల స్థాయిలో తీసుకొచ్చాం**
**గ్లోబల్ మార్కెటింగ్‌కు ప్రణాళికలు సిద్ధం చేయండి**
**కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో.. రాష్ట్రంలో మెప్మా, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న డ్వాక్రా ఉత్పత్తులకు కూడా అదేస్థాయిలో 'స్వయం' పేరుతో బ్రాండింగ్ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దీనికోసం ప్రత్యేక లోగోను కూడా తయారు చేశామన్నారు. పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తున్న అమూల్ తరహాలోనే ఎస్‌హెచ్‌జీ మహిళల భాగస్వామ్యంతో కూడిన డ్వాక్రా ఉత్పత్తులను కూడా సహకార విధానంలో గ్లోబల్ మార్కెటింగ్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ల సదస్సులో 'ప్రోడక్ట్ పర్ఫెక్షన్' అంశంపై సీఎం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా సంఘాల్లో కోటీ 10 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, వీరంతా రూ.5 వేల కోట్లు అప్పు తీసుకుని తిరిగి చెల్లించే స్థితిలో ఉన్నారని తెలిపారు. అందుకే బ్యాంకులు కూడా వారికి ఉదారంగా రుణాలు ఇస్తున్నాయని చెప్పారు. ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు జిల్లాకు ఒక బ్రాండ్‌ను ఏర్పాటు చేయగలిగితే అద్భుతంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలని సూచించారు. ఏ బ్రాండ్ పేరూ లేకపోతే మార్కెట్‌లో ఆ ఉత్పత్తుల విలువ సగానికి తగ్గిపోతుందన్నారు. 'స్వయం' బ్రాండ్ కోసం డ్వాక్రా ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలు ఉండేలా క్వాలిటీ పర్ఫెక్షన్, ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ అత్యంత కీలకమని చెప్పారు. అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని ప్రామాణిక మార్పులు తీసుకురావాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రోడక్ట్ పెర్ఫెక్షన్ కోసం తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

## ఇంఛార్జ్ ఆర్ టి ఓ గా అనిల్ కుమార్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మెడికల్ సెలవు వెళ్లారు. ఎం వి ఐ జె. అనిల్ కుమార్ కుప్రాంతీయ రవాణా శాఖ అధికారిగా రవాణా కమిషనర్ పూర్తి అదనపు బాధ్యతలను చేపట్టారు.



## సత్యమ్మ తల్లి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామంలో సత్యమ్మ తల్లి దేవస్థాన ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లిడాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు , కళ్ళం శివరామిరెడ్డి గారు, కళ్ళం కోటిరెడ్డి , చావా రమేష్ బాబు , గంజి శ్రీనివాసరావు , దినేష్ రెడ్డి , గజ్జి సుబ్బయ్య , అన్నపరెడ్డి శివారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** వైయస్సార్ పార్టీ16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ స్థాపన లక్ష్యాలనుస్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరసరావుపేట అభివృద్ధి మరియు పేదల సంక్షేమమే ఎమ్మెల్యే అరవింద బాబు ధ్యేయం.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో జిల్లాలోనే రెండవ స్థానంలో,ప్రజా సేవలో ఎప్పుడూ మొదటి స్థానంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు నిలిచారు. సమర్థవంతమైన నాయకత్వానికి మరో నిదర్శనం నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు.నియోజకవర్గ అభివృద్ధిలో పల్నాడు జిల్లాలోనే రెండవ స్థానాన్ని సాధించడమే కాకుండా కష్టాల్లో ఉన్న పేదలకు అండగా నిలవడంలో అరవింద బాబు ఎప్పుడూ ముందుంటారని మరోసారి రుజువు చేసారు.గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో 47 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ. 28,77,774/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సి యం ఆర్ ఎఫ్) చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం,
పారదర్శకమైన పాలన మరియు వేగవంతమైన అభివృద్ధి,నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించడం
నరసరావుపేటను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతున్న ఎమ్మెల్యే అరవింద బాబు కు నరసరావుపేట నియోజకవర్గ ప్రజలు ధన్యవాదములు తెలుపుతున్నారు.

## అభివృద్ధి పథంలో చంద్రాజుపాలెం గ్రామం



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న బెల్లంకొండ మండలం. మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో శరవేగంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.

## కనిగిరిలో జాబ్ మేళా!



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు మేన్ పవర్ మేనేజ్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరిలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరయ్యారు. జాబ్ మేళాను సందర్శించిన కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి యువతతో మాట్లాడి వారి విద్య, నైపుణ్యాల గురించి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కనిగిరి ప్రాంతంలోనే మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కాదు ఫ్యామిలీ కార్డు

**ఇక వేరుగా ప్రత్యేక కార్డు..దానితోనే సంక్షేమ లబ్ధి**
**సూపర్ సిక్స్ పథకాలూ అనుసంధానం**
**రెండేళ్లలో 5 లక్షల కుటుంబాలు బీపీఎల్ నుంచి బయటికొచ్చే అవకాశం**
**జీరో పావర్టీపై కలెక్టర్ల సదస్సులో ప్రజెంటేషన్**



**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రేషన్ కార్డుతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాల అమలుకు ఫ్యామిలీ కార్డు విధానం తీసుకొస్తున్నట్లు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయరీ?షకుమార్ తెలిపారు. ఆ కార్డుతోనే అన్ని రకాల పథకాల లబ్ధి చేకూరుతుందని, దీనిపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా ఫ్యామిలీ కార్డుతో అనుసంధానం చేస్తామని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో జీరో పావర్టీ అంశంపై ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. మార్గదర్శి, బంగారు కుటుంబం పథకం అమలు తీరును వివరించారు. 20 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానం చేశామన్నారు. గ్రామస్థాయిలో బంగారుమిత్రలను నియమించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తామన్నారు. రాష్ట్రంలో కోటిన్నరకు పైగా కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన(బీపీఎల్) ఉండగా, రాబోయే రెండేళ్లలో 5 లక్షల కుటుంబాలు బీపీఎల్ నుంచి బయటపడే అవకాశం ఉందని చెప్పారు.
జిల్లా నైపుణ్య ప్రణాళికలు జిల్లా స్థాయిలో నైపుణ్య ప్రణాళికలు రూపొందించాలని నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. శాఖను పునర్వ్యవస్థీకరించామని, జిల్లాల్లో ఉపాధి కల్పన, నైపుణ్య అధికారులు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా లక్ష మందికి స్కిల్ అసట?సమెంట్ చేస్తున్నామని, ఈ నెలాఖరుకు ఇది పూర్తవుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకూ 1.46 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.

# జనం కోసం జగన్ ఎత్తిన జండా మన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జండా శంకర్రావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** జనం కోసం జగన్ ఎత్తిన జెండా మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా అని పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ఆశయాలకోసం ప్రజల్లో పుట్టిన పార్టీ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్రోసూరు లోని నాలుగు రోడ్ల సెంటర్ , అచ్చంపేటలో మరియు పెదకూరపాడు గ్రామలలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు .వై యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసిన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి నాయకులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నంబూరు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు అయిన పార్టీ జండాను వదలకుండా తమ భుజాన మోస్తున్న నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేసారు. పేద ప్రజల గుండె చప్పుడు అయిన దివంగత నేత వై యస్ రాజశేఖరరెడ్డి ఆశయాల కోసం 16 ఏళ్ల క్రితం మాజీ ముఖ్య మంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు . ఈ కార్యక్రమం పెదకూరపాడు నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు యెనుముల మురళీధర్ రెడ్డి, నియోజకవర్గం లోని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా పనిచేయాలి..


**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండోరోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో జరిగింది. ఈ కాన్ఫరెన్సులో సూపర్ సిక్స్, సంక్షేమ పథకాల అమలుపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్ధిదారులకు ప్రజాప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాలను పారదర్శకతతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల గురించి పేదలకు తెలియజేసేలా లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.




సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ధి కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ధి కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్ధిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్ధిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్స్‌మెంట్ చేశామని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తాం.. అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి.. సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్ట్‌గా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# పన్ను ఎగవేతలను అరికట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో పన్ను ఎగవేతలను నిరోధించేందుకు పటిష్ఠమైన కార్యాచరణ చేపట్టాలని, ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలో కొనసాగుతున్న ఆరో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆయన ఆదాయార్జన శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను ఎగవేతలపై కఠినంగా వ్యవహరించాలని అయితే పన్ను చెల్లింపుదారులను అనవసరంగా వేధించవద్దని స్పష్టం చేశారు.కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలను పొరుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేసుకొని, ఆంధ్రప్రదేశ్‌లో పనులు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనులు చేస్తున్నప్పటికీ, వారి నుంచి రాష్ట్రానికి రావాల్సిన పన్నులు రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలో ఉన్న కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్ర ఖజానాకే చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గట్టిగా చెప్పారు.పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి నమోదైతేనే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుంది. ప్రతి రంగంలోనూ వృద్ధి సాధించడం ద్వారా నిర్దేశిత జీఎస్‌డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి అని చంద్రబాబు అన్నారు. పన్ను ఎగవేతలకు పాల్పడి ఎవరూ తప్పించుకోవడానికి వీల్లేదని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించేలా చూడాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పన్ను వసూళ్ల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తూనే, నిజాయితీపరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.సూపర్ సిక్స్ సహా ఇతర సంక్షేమ పథకాల అమలులో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ సంక్షేమ లేఖ అందజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రతి నెలా ఏ కుటుంబానికి పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుందో స్పష్టంగా తెలియజేస్తూ లేఖ ఇవ్వాలి. దీనివల్ల ప్రభుత్వ పనితీరులో పారదర్శకతతో పాటు, లబ్ధిదారుల్లో పథకాలపై యాజమాన్య భావన పెరుగుతుంది అని అన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి త్వరలోనే ఒక క్యాలెండర్‌ను కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో, అదే స్థాయిలో పేదల సంక్షేమం, వారి సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలి. సంపద సృష్టితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయం అని చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని, ఇందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.1,775 కోట్లు రీయింబర్స్ చేసిందని తెలిపారు.సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు.

# వేసవి కోసం 'యాక్షన్ ప్లాన్

### వేసవికాల దృశ్య అధికార పల్నాడు జిల్లా యంత్రాంగం అప్రమత్తం– యాక్షన్ ప్లాన్ అమలుకు సిద్ధం.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట**– రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు,పశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా "సమ్మర్ యాక్షన్ ప్లాన్" అమలు చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో డి.ఆర్.ఓ. వి.నారద ముని,నరసరావుపేట ఆర్డీఓ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమతమ విభాగాల వారీగా రూపొందించిన ముందస్తు ప్రణాళికలను అధికారులకు వివరించారు.

?వేసవి తీవ్రతపై విద్యార్థులు,వృద్ధులు, కూలీలు మరియు ఉద్యోగులకు అవగాహన కల్పించేలా ప్రతి సచివాలయం, ఎంపీడీఓ మరియు తహశీల్దార్ కార్యాలయాల్లో గోడ పత్రికలు ప్రదర్శించాలని నిర్ణయించారు.

వడదెబ్బ తగిలిన వారికి తక్షణ చికిత్స అందించేలా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు,మందులు సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రవికి సూచించారు.ప్రత్యేక ప్రాంతాలలో చలివేంద్రాలు,మజ్జిగ పంపిణీ చేపట్టాలని ఆదేశించారు.

? గ్రామాల్లో మరియు మున్సిపాలిటీల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అవసరమైన చోట వాటర్ ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని, మంచినీటి చెరువులను ఎప్పటికప్పుడు నింపి, శుభ్రమైన నీరు అందేలా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల పని వేళల్లో మార్పులు చేశారు. ఉదయం 5:00 నుండి 10:00 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4:00 నుండి 7:00 గంటల వరకు పనులు చేసుకునేలా చూడాలని పని ప్రదేశాల్లో నీడ మరియు తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

పశుగ్రాసం మరియు తాగునీరు కొరకై పశువులకు నీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు.

? అగ్ని ప్రమాదాల నివారణ కొరకు వేసవిలో ఇళ్లు,ఆస్తులు అగ్నిప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని కోరారు.

?ఈ సమీక్షా సమావేశంలో డి.పి.ఓ ఈ.నాగేశ్వర్ నాయక్, ఆర్టీసీ ఆర్.ఎం. రజిత కుమారి,మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బుచ్చయ్య పాలెం స్కీం వాటరు సకాలంలో అందట్లేదని ప్రజల ఆవేదన





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు అమరావతి న్యూస్ :** పెదకూరపాడు మండలం 14 గ్రామాలకి అమరావతి మండలం ఐదు గ్రామాలకు బుచ్చిపాలెం వాటర్ స్కీం జల జీవన్ మిషన్ ద్వారా వాటర్ గ్రామాలకు సక్రమంగా అందట్లేదని గురువారం అమరావతి పెదకూరపాడు గ్రామాలలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఒకరోజు సక్రమంగా నీరు వస్తే నాలుగు రోజులు రావట్లేదని అలా నెల రోజుల్లో మొత్తంగా 10 రోజులు నీరు రాని పరిస్థితి ఉందని ప్రజలు అంటున్నారు . సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. వాటర్ స్కీం లో పనిచేసే వాటర్ వదిలే వాళ్ళు కూడా సక్రమంగా జీతం ఇవ్వట్లేదని వాటర్ వదిలే వాళ్ళు తెలియజేశారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

శుక్రవారం 13 మార్చి 2026

# చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయం! ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** ,పట్టణంలోని పెద్ద బజారులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో గురువారం ఉదయం సర్వేంద్రమును లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సుహస్తాలతో మజ్జిగను పంపిణీ చేశారు .వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల ఆయన ఆర్యవైశ్యులను ప్రశంసించారు. తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ను ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# భద్రతా నియమాలు పాటించని ట్రాక్టర్ల సీజ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి ఉలవపాడు**,జాతీయ రహదారి మీద అర్ధరాత్రి వేళలో కనీస రోడ్డు భద్రతా నియమాలు పాటించకుండా కావలి వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న రెండు కట్టెల లోడు ట్రాక్టర్లను ఎస్సై సుబ్బారావు తెలిపారు. సీజ్ చేసి కేసు నమోదు చేశారు. త్వరలో కోర్టు కు పెట్టి నిబంధనలు పాటించని డ్రైవర్లకు శిక్ష పడేలా చేస్తామని తెలిపారు. పాటించాల్సిన నియమాలు జాతీయ రహదారి మీద రాత్రి వేళల్లో కట్టెల లోడుతో వెళుతూ ప్రమాదాలకు కారణం అయ్యే ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని, భారీ జరిమానా విధించేలా చేస్తామని హెచ్చరించారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం

– 'దండి మార్చ్ 2.0'ను విజయవంతం చేయండి– కందుల జార్జ్



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 'వైబ్రాట్స్ ఆఫ్ కలాం' ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న దండి మార్చ్ 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంస్థ నరసరావుపేట కోఆర్డినేటర్ కందుల జార్జి పిలుపునిచ్చారు. ఈ ఉద్యమంలో భాగంగా గురువారం నరసరావుపేట లోనీ న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ (నీడ్స్)ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ వర్కర్ మంద ప్రేమ్ కుమార్ ను కలిసి కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేసి ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా కందుల జార్జి మాట్లాడుతూ "నేటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారి పట్ల ప్రజల్లో ముఖ్యంగా యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ దండి మార్చ్ 2.0 ముఖ్య ఉద్దేశ్యంఅని అన్నారు.వేలాది మంది విద్యార్థులు మరియు యువతతో భారీ ర్యాలీ నిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం ద్వారా దేశవ్యాప్తంగా స్ఫూర్తిని నింపాలని మేము దృఢ సంకల్పంతో ఉన్నామని పేర్కొన్నారు. బలమైన ఉద్యమం ద్వారానే మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం సాధ్యమవుతుందని సమాజ సహకారంతో ఈ మహమ్మారిని అరికట్టవచ్చని తెలిపారు.

# భూసేకరణ పునః పరిశీలన నితిన్ గడ్కరీని కలసిన ఎంపి మాగుంట

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా హైవేస్ శాఖ మంత్రి నితిన్ గడ్కరి ను ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలసి అత్యవసర పరిస్థితులలో విమానాల దిగుటకు ప్రకాశం జిల్లా, శింగరాయకొండ వద్ద ఎమర్జెన్సీ లాండింగ్ గతంలో ఏర్పాటుచేయడం జరిగిందని చర్చించారు. ప్రస్తుతం, సదరు ఎమర్జెన్సీ లాండింగునకు ఇరువైపుల మరికొంత భూమిని సేకరించుటకు కేంద్ర రోడ్డు రవాణ హైవేస్ శాఖవారు చేసిన ప్రతిపాదనలపై అచ్చుటి శింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు, కలికివాయి, కనుమల్ల పరిసర గ్రామాల ప్రజలు, స్థానిక నివాసులు స్థలాలు – భూములు కలవారు ప్రతుత భూసేకరణ వలన వారి స్థానిక నివాసాలకు, వ్యవసాయ కార్యకలాపాలకు రోజువారి పనులకు ఎన్నో ఇబ్బందులు అంతరాయాలు కలుగుననిఈ విషయంపై స్థానికంగా విస్తుత సంప్రతింపులు అంచనా అవసరమున్నదని, పరిశీలించవలసినదిగా కోరారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి విమానయాన భద్రత జాతీయ అత్యున్నత ప్రాదాన్యతలతోపాటు, స్థానిక ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని వారి విజ్ఞప్తిని పరిశీలించి



ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోనవలసినదిగా చెప్పారు.దానికి మంత్రి సానుకూలంగా స్పందించి ప్రత్యేక బృందాన్ని పంపి తగు చర్యలను తీసుకుంటానని తెలియజేశారు.

# వివేకా హత్య కేసులో దర్యాప్తు ముగిసింది!

**ఇక విచారణ అక్కర్లేదు.. మిగిలింది కోర్టు ట్రయలే.. సుప్రీంలో సీబీఐ**

**సునీత తరపు సీనియర్ న్యాయవాది లూథ్రా అభ్యంతరం**

**కీలక ఆధారాలున్నందున నిందితుల బెయిల్ రద్దు చేయాలని వినతి**

**ఇవన్నీ ట్రయల్ కోర్టులో తేల్చుకోవాలన్న ధర్మాసనం**

**ఆ వెంటనే ట్రయల్ ప్రారంభించాలని ఆదేశం**



**న్యూఢిల్లీ, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ముగిసిందని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ప్రకటించింది. ఇప్పటికే మూడో సప్లిమెంటరీ చార్జిషీటు కూడా దాఖలు చేశామని.. ఇక తదుపరి దర్యాప్తు ఏమీ అవసరం లేదని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. మిగిలింది దిగువ కోర్టు విచారణ మాత్రమేనని పేర్కొంది. ఈ వాదనతో వివేకా కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా విభేదించారు. తమ అభ్యంతరాలపై స్పష్టత రాలేదని.. ఈ కేసులో తమ వద్ద కీలక మెటీరియల్ ఉందని తెలిపారు. నిందితుల ప్రమేయానికి సంబంధించి కీలక ఆధారాలు ఉన్నందున.. వాటిని పరిగణనలోకి తీసుకుని వారికిచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరారు. నిందితులు గతంలో కేసును ప్రభావితం చేసిన అంశాలను గమనంలోకి తీసుకోవాలన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి (ఏ-5), వైఎస్ అవినాశ్‌రెడ్డి (ఏ-8), వైఎస్ భాస్కర్‌రెడ్డి (ఏ-7), గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి (ఏ-6), యాదాటి సునీల్ యాదవ్(ఏ-2), గంగిరెడ్డి(ఏ-1)లకు దిగువ కోర్టు ఇచ్చిన బెయిళ్లను రద్దు చేయాలని సునీతారెడ్డి, సీబీఐ వేర్వేరు పిటిషన్లు దాఖలుచేయడం తెలిసిందే. కేసులో అన్ని కుట్రకోణాలను వెలికితీసేంతవరకూ సీబీఐ దర్యాప్తు జరిపేలా ఆదేశాలించాలని సునీతారెడ్డి కోరగా.. హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు నిరాకరించింది. కేవలం ఇద్దరి పాత్రను వెలికితీసేంతవరకే దర్యాప్తు జరపాలని సీబీఐని ఆదేశించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు అన్ని వ్యాజ్యాలనూ కలిపి బుధవారం జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అన్నీ సుప్రీంకోర్టులోనే తేల్చుకోవాలనుకోవడం సరికాదని, దిగువ కోర్టుకు వెళ్లాలని స్పష్టంచేసింది. బెయిల్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన అన్ని పిటిషన్లనూ కొట్టివేస్తున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో.. దర్యాప్తు పూర్తయిన నేపథ్యంలో కింది కోర్టులో విచారణను ఇకపై వేగవంతం చేయాలని ఆదేశించింది. సీఆర్‌పీసీ సెక్షన్ 207 కింద నిందితులకు చార్జిషీట్లు, ఇతర ఆధారాల పత్రాలను అందజేసే ప్రక్రియను నాలుగు వారాల్లోగా పూర్తి చేయాలని సీబీఐ ప్రత్యేక కోర్టుకు సూచించింది. ఇది ముగిసిన వెంటనే, వీలైనంత వేగంగా కేసు ట్రయల్ ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించింది.

కడప వెళ్లడానికి శివశంకర్‌రెడ్డికి మూడ్రోజులు అనుమతి వివేకా హత్య కేసులో ఏ5 దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కడప వెళ్లేందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు పాక్షికంగా అనుమతి ఇచ్చింది. తన తల్లి ఆరోగ్యం సరిగా లేనందున కడప వెళ్లేందుకు నెల రోజులు అనుమతి ఇవ్వాలని శివశంకర్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై కోర్టు బుధవారం విచారణ చేపట్టింది. నెల కుదరదని.. మూడ్రోజులు మాత్రమే కడప వెళ్లేందుకు అనుమతి ఇస్తున్నట్టు తెలిపింది. అక్కడ బంధువులతో తప్ప వేరెవరితోనూ మాట్లాకూడదని, సాక్షులను కలవడం, ప్రభావితం చేయడం చేయకూడదని ఆదేశించింది. సీబీఐకి సమాచారం ఇచ్చాకే కడప వెళ్లాలని, స్థానిక పోలీసులు శివశంకర్‌రెడ్డిపై నిఘా ఉంచాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# 'స్వచ్ఛాంధ్ర'పై సీరియస్‌నెస్ లేదు

**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛాంధ్ర' నిర్వహణపై ఇంకా సీరియస్‌నెస్ రాలేదని సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి 14 నెలలైనా ఇంకా చాలాప్రాంతాల్లో అధికారులు అలాగే వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా 'స్వచ్ఛాంధ్ర' అంశంపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సుర్ట?షకుమార్ ప్రజెంటేషన్ ఇస్తున్నప్పుడు సీఎం జోక్యం చేసుకొని ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఇటీవల కాకినాడ, సామర్లకోట వెళ్లినప్పుడు అక్కడ పారిశుధ్యం చాలా దారుణంగా ఉందని, రోడ్ల పక్కన చెత్త కనిపించిందని తెలిపారు. ప్రజారోగ్య పరంగా 'స్వచ్ఛాంధ్ర' చాలా సీరియస్ కార్యక్రమమని, ఇది మన సంస్కృతిలో భాగం కావాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని చెప్పారు. పల్లెల్లో కూడా పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. స్మార్ట్ హెల్త్‌కేర్, వ్యవసాయంలో సాంకేతికత, విద్య, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో డీప్ టెక్ వినియోగం పెరగాలని సూచించారు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి ఎలాంటి నిబంధనలు ఉండకూడదని, ఇప్పటికే ఉన్నవాటిని వెంటనే తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులను వ్యసాయంతో పాటు ఉద్యాన, పశు సంవర్ధక రంగాలవైపు మళ్లించాలని చెప్పారు. ఆర్‌అండ్‌బీ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్యశాఖల్లో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల్లో మహిళా పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. స్వర్ణవార్డు, స్వర్ణ గ్రామం సిబ్బంది సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకునే అంశంపై కలెక్టర్లకు స్వేచ్ఛ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలోనూ ఆర్టీజీఎస్ కేంద్రాలు, డ్యాష్ బోర్డులు ఏర్పాటు చేసుకుని రియల్‌టైమ్ గవర్నెన్స్ అమలు చేయాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25వ తేదీల్లో 'రైతన్నా–మీకోసం' చేపట్టాలన్నారు.

ఢిల్లీ వెళ్లి నిధులు సాధించండి కేంద్రం నుంచి మంజూరై ఇంకా రాష్ట్రానికి అందని పెండింగ్ నిధులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు తెచ్చుకోవాలని కార్యదర్శులు, శాఖాధిపతులు, కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. దీనికోసమే అసెంబ్లీ సమావేశాలు త్వరగా పూర్తి చేశామని తెలిపారు. మూలధన వ్యయానికి సంబంధించిన బిల్లులు ఏ శాఖలో ఉన్నా తక్షణమే యూసీలు సమర్పిస్తే, సాస్కీ పథకం కింద కేంద్రం మరిన్ని నిధులు అందిస్తుందని వివరించారు. మైనింగ్‌లో



సాస్కీ సంస్కరణలు గడువులోగా పూర్తిచేసి అదనంగా వచ్చే రూ.300 కోట్లు తెచ్చుకోవాలన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించిన సంస్కరణలు అమలు చేస్తే అదనంగా రూ.350 కోట్లు వస్తాయి కానీ, ఆ ప్రతిపాదన ఇంతవరకు కేంద్రానికి పంపలేదని, దాని గడువు ముగిసిపోయిందని అధికారులు చెప్పారు. అయినా కేంద్రంతో మాట్లాడి ప్రయత్నిద్దామని సీఎం చెప్పారు. "భూసంస్కరణలు అమలు చేస్తే అదనంగా రూ.250 కోట్లు వస్తాయి. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రం పరిశీలనలో ఉన్నాయి. వైజాగ్‌లోని యూటీఈ మాల్‌కి రూ.172 కోట్లు మంజూరైతే, మొదటి దశలో రూ.86 కోట్లు విడుదలయ్యాయి. వీటిని పూర్తిగా వాడలేదు. ఈ నెల 15లోగా పూర్తిగా వాడి యూసీలు సమర్పిస్తే రెండోదశ రూ.86 కోట్లు విడుదలవుతాయి. ఈ దిశగా చర్యలు తీసుకోవాలి" అని చంద్రబాబు ఆదేశించారు. రాజమండ్రి, గడికోటలోని టూరిజం ఐకానిక్ సెంటర్ ప్రాజెక్టులు, వైజాగ్‌లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ప్రాజెక్టులకు కూడా మొదటి విడత నిధులు 15లోగా పూర్తిగా వాడితే, రెండో విడత నిధులు విడుదలవుతాయని సీఎం చెప్పారు.

ఎల్పీజీ సరఫరాపై ముగ్గురు మంత్రులతో కమిటీ

రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై కలెక్టర్ల సమావేశంలో సీఎం సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏజెన్సీల దగ్గర 5 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ చెప్పారు. దేశంలో అన్ని రాష్ట్రాల పరిస్థితీ ఇలాగే ఉందని తెలిపారు. దీంతో ఎల్పీజీ, ఉద్యాన పంటల మార్కెట్‌ను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ సభ్యులుగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎక్కడా గ్యాస్ కొరత లేదని, కేంద్రంతో మాట్లాడి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

# అసాంఘిక కార్యకలపాలకు చర్యలు!
## డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు , డివిజన్ పరిధిలో లో 9 పోలీస్ స్టేషన్స్ ల లోని పేకాట , కోడిపందాలు కోడి పందాలు ఆడే పాత ముద్దాయి లను డిఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా డి ఎస్ పి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎవరైనా సబ్ డివిజన్ పరిధిలో పేకాట గాని లేదా కోడి పందాలు ఆడిన , వాటిని నిర్వహించిన వారిపై కేసులను నమోదు చేసి జైలుకు పంపిస్తామని చెప్పారు, అంతే కాకుండా వారిపై షీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. పాత ముద్దాయి లపై పేకాట, కోడి పందాలు పై నిరంతరంగా నిఘా పెట్ట మని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశాలను జారీ చేసామని తెలిపారు. ఈ కౌన్సెలింగ్ లో సీఐకందుకూరు, కందుకూరు టౌన్ , ఉలవపాడు, లింగసముద్రం, వివి పాలెం, కొండపి, మర్రిపూడి, పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సర్టిఫికెట్లు అడగొద్దు
## డిజి వెరిఫైలో పరిశీలించాలి.. కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు




**అమరావతి, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో ప్రజలకు ఒక ప్రభుత్వ విభాగం ఇచ్చిన వివిధ రకాల ధ్రువీకరణ సర్టిఫికెట్లను మరో ప్రభుత్వ విభాగానికి ప్రజలు పత్రాల రూపంలో సమర్పించడమనేది ప్రస్తుత రోజుల్లో ఆమోదించదగిన చర్య కాదని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యారంగంలో అడ్మిషన్లకు, రిక్రూట్‌మెంట్ బోర్డులు పరిశీలించడానికి, వివిధ పథకాలకు అర్హత కోసం, ఇతర ప్రభుత్వ సేవల కోసం ఒక వ్యక్తి తన సర్టిఫికెట్లు పట్టుకొని తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్, ఇతర సర్టిఫికెట్లను ప్రభుత్వమే ప్రజలకు ఇస్తోంది. కావున, ప్రభుత్వం ఇచ్చే ప్రతి సర్టిఫికెట్‌ను బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారంగా ఇతర ప్రభుత్వ శాఖలు చూడగలిగే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇది పూర్తిస్థాయిలో అమలవుతుందో లేదో పర్యవేక్షించే బాధ్యతను ఐటీ శాఖకు అప్పగించారు.

రైల్వేకు లాజిస్టిక్ పార్కులు అనుసంధానం: సీఎం

లాజిస్టిక్ పార్కులను రైల్వేకు అనుసంధానం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇచ్ఛాపురం నుంచి చెన్నై వరకు రెండు వరుసల రైల్వే లైనును నాలుగు లైన్లకు విస్తరిస్తున్నారని తెలిపారు. రైల్వే వల్ల తక్కువ ఖర్చుతో రవాణా జరుగుతుందన్నారు. అన్ని జిల్లాల్లో హెలిపోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్‌లో 16 లక్షల ప్యానెళ్లు జూన్ నాటికి బిగించాలన్నారు. కుసుమ్ రెండో దశ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తున్నామని చెప్పారు. అంతకుముందు ఐ అండ్ ఐ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ... నాలుగు సీపోర్టులు అభివృద్ధిలో ఉన్నాయన్నారు. 93 జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి జిల్లాలో హెలిపోర్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకొచ్చిందని, దాన్ని కలెక్టర్లు వినియోగించుకోవాలని సూచించారు.

# రెండేళ్లుగా 'రంజాన్ తోఫా' ఎందుకు అమలు చేయడంలేదు?



**మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పేద ముస్లింలకు చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇస్తానన్న 'రంజాన్ తోఫా' ఏదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు.

# ప్రజల ఆకాంక్షే 'మనమిత్ర'కు ప్రేరణ

### వాట్సాప్ సేవలు తేవడం కోసం విస్తృతంగా చర్చించాం
### మనమిత్రతో ప్రజలకు వేగంగా సేవలు
### వాట్సాప్ సిటిజన్ ఫోరమ్‌లో మంత్రి లోకేశ్



**న్యూఢిల్లీ, మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** యువగళం పాదయాత్ర సమయంలో రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేసిన ఆకాంక్షే 'మనమిత్ర' వాట్సాప్ సేవలకు ప్రేరణ అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ష?ట్రనిక్స్ శాఖల మంత్రి లోకేశ్ చెప్పారు. ప్రజల విశ్వాసానికి కేంద్రంగా మనమిత్ర సేవలు ఉండాలన్న తమ రాజకీయ సంకల్పం.. అధికార యంత్రాంగం ఆలోచన విధానాన్ని మార్చివేసిందని అన్నారు. బుధవారం ప్రఖ్యాత సంస్థ మెటా ఆధ్వర్యంలో జరిగిన వాట్సాప్ సిటిజన్ ఎంగేజ్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఫోరమ్‌లో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మెటా వైస్‌ప్రెసిడెంట్, ఇండియా, సౌత్‌ఈ?స్ట ఆసియా హెడ్ సంధ్యా దేవనాథన్ సంధానకర్తగా వ్యవహరించారు. ఫైర్‌సైడ్ చాట్‌లో సంధ్యా దేవనాథన్ అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సూటిగా సమాధానమిచ్చారు. "యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు నాకు వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన వచ్చింది. ఒక బటన్ నొక్కితే కిరాణా సరుకులు, టాక్సీలు వస్తున్నాయి. సినిమాలు చూడగలుగుతున్నాం. మరి పౌరసేవలను అందించడంలో ప్రభుత్వం ఎందుకు చురుకుగా వ్యవహరించడం లేదు? అని పాదయాత్ర సమయంలో ప్రజలు నన్ను అడిగారు. పౌరసేవలను సులభతరం చేసి ఈజ్ ఆఫ్ లివింగ్ కల్పిస్తామని అప్పట్లో ప్రజలకు వాగ్దానం చేశాను. సీఎం చంద్రబాబు ఎప్పుడూ 'ముందుగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురండి' అని చెప్పేవారు. ఇక్కడ అతిపెద్ద సవాలు అంతర్గత రాజకీయాలు. వ్యవస్థపై నియంత్రణ ఉంచుకోవాలని ప్రతిశాఖ కోరుకుంటుంది. అందరినీ కూర్చోబెట్టి చర్చించి, వారి ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫ్ట?స)లను తెరిచేలా చేయడమే అతిపెద్ద సవాలు. నేను మంత్రులు, కార్యదర్శులతో చర్చలు జరిపి, ఇది సీఎం ఆదేశం అని చెప్పాను. ప్రజలకు సేవలు అందుబాటులో ఉంచుదామన్నాను. మేం మొదట ప్రజలకు ఎక్కువగా ఉపయోగపడే సేవలతో మొదలుపెట్టాం. ఇప్పుడు మెనూ ఆధారిత విధానం నుంచి ఏఐ ఆధారిత విధానానికి వెళ్లాలనుకుంటున్నాం. దీనికి రాజకీయ సంకల్పం చాలా ముఖ్యం.

ప్రజల జీవితాల్లో గణనీయ మార్పులు..

వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజల జీవితాల్లో గణనీయ మార్పులు వచ్చాయి. గతంలో హాల్‌టికెట్లు పొందడం చాలా ఇబ్బందిగా ఉండేది. వాటిని వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం వల్ల విద్యార్థుల సమయం, శ్రమ ఆదా అయ్యాయి. విద్యుత్, ఇతర బిల్లులు చెల్లించడం కూడా ఒక గొప్ప మార్పు. ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వివిధ విభాగాలకు ర్యాంకులు ఇస్తాం. సీఎం దీనిని వారం వారం సమీక్షిస్తారు. 1-10 స్కేల్‌లో ప్రజలు మాకు 8.5 లేదా 9 రేటింగ్ ఇస్తున్నారు. మా డేటా లేక్ ప్రా జెక్టు పౌరుడి కేంద్రంగా డేటాను ఏకీకృతం చేస్తుంది. ఉదాహరణకు ఒకసారి ఓ వ్యక్తికి జనన ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసిన తర్వాత అనేక ఇతర విషయాలను స్వయంచాలకంగా ఏకీకృతం చేయొచ్చు.

గ్రామీణులకు వాట్సాప్ సేవలు..

గ్రామీణ వినియోగదారులు కూడా ఇప్పుడు వాట్సాప్ సేవలకు అలవాటుపడుతున్నారు. రైతులు ఏయే ప్రభుత్వ సేవలకు అర్హులో అర్థం చేసుకోవడానికి ఇది చాలా కీలకం. పథకాల ద్వారా లబ్ధి పొందారో లేదా అని తెలుసుకోవడానికి వారిని స్వయంగా సంప్రదించవచ్చు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే తమ ఫోన్ నుంచే ఫిర్యాదులు చేయవచ్చు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. ఎన్ని పరిష్కారమయ్యాయి అని చూసేందుకు ఇది తోడ్పడింది. ఇదంతా ఆన్‌లైన్‌లో చేయడానికి తగినంత రక్షణ ఉంటుంది. వాట్సాప్ గవర్నెన్స్‌లో పౌరసేవల సంతృప్తి స్కోర్‌లు మెరుగుపడుతున్నాయి." అని లోకేశ్ చెప్పారు.

నేడు క్యాప్‌జెమినీ ప్రతినిధులతో లోకేశ్ భేటీ

రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి లోకేశ్ బుధవారం రాత్రి విశాఖపట్నం వచ్చారు. దిగ్గజ ఐటీ సంస్థ క్యాప్‌జెమినీ విశాఖపట్నంలో కార్యాలయం ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అందుకు అవసరమైన భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలో ఆ సంస్థకు చెందిన ప్రతినిధులతో మంత్రి లోకేశ్ గురువారం నోవాటెల్ హోటల్‌లో సమావేశమవుతారు.

రామ్మోహన్ ఇంటికి లోకేశ్

మంత్రి లోకేశ్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు కూటమి ఎంపీలు, లోకేశ్ హాజరయ్యారు. రామ్మోహన్‌నాయుడి పిల్లలను ఎత్తుకుని లోకేశ్ వారితో సరదాగా మాట్లాడించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీలు ఈ విందుకు హాజరయ్యారు.

# ప్యానిక్ బుకింగ్స్'తో కొరత వాతావరణం..
## యుద్ధం వేళ డొమెస్టిక్ గ్యాస్‌కు సమస్య రాకుండా అన్ని చర్యలు



**మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** యుద్ధ ప్రభావాన్ని ప్రతివర్గం ఏదొక రూపంలో చవిచూస్తోంది. ఆగకుండా సాగుతున్న యుద్ధం కారణంగా గ్యాస్‌కు కొరత ఏర్పడవచ్చునన్న అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకుంది. గృహ వినియోగ గ్యాస్‌కు కొరతరాకుండా అన్ని ఏర్పా ట్లు చేసింది. అయినా, భయంతో గృహ వినియోగదారులు భారీగా ముందస్తు బుకింగ్‌ల కు ప్రయత్నిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు 'పానిక్ బుకింగ్స్' పెద్ద తలనొప్పిగా మారాయి. ఈ ప్రభావం ఐవీఆర్‌ఎస్(ఇంటెరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) బుకింగ్స్ మీద పడి, సర్వర్ స్తంభించిపోతోంది. పానిక్ బుకింగ్స్‌ను నియంత్రించడానికి కేంద్ర ప్రభు త్వం ఐవీఆర్‌ఎస్ సర్వర్‌ను స్లో డౌన్ చేసింద ని తెలుస్తోంది. ఈ విషయాన్ని గ్యాస్ ఏజెన్సీలు కూడా అంగీకరిస్తున్నాయి.

నిబంధనలు కఠినతరం

బుకింగ్స్ విషయంలో పరిమితులు విధించారు. సింగిల్ సిలిండర్‌కు 21 రోజులు, డబుల్ సిలిండర్‌కు 30 రోజులు వేచి చూడా లి. 21 రోజుల తర్వాత సిలిండర్ బుక్ చేస్తే .. రెండున్నర రోజుల్లో డెలివరీ చేసేలా తాజా గా కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. నిజానికి, ఈ నిబంధనలు ఎప్పటినుంచో ఉన్నాయి. కాకపోతే, ఇప్పటిదాకా బుకింగ్ చేయగానే సిలిండరు ఇస్తున్నారు. ఇక ముందుమాత్రం కచ్చితమైన గడువు పాటించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆయిల్ కంపెనీల జిల్లా కో-ఆర్డినేటర్ల నుంచి డీలర్ల వరకు ఆదేశాలు జారీచేశారు. దీనిపై కో ఆర్డినేటర్లను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా, గృహ వినియోగ గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలన్నింటి పరిధిలో 1.59 కోట్ల మేర ఎల్‌పీజీ డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి. ఏ వినియోగదారుడికీ ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదు.

నిల్వలు మరో రెండు రోజులే..

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల నిల్వలు తగ్గిపోతున్నాయి. మూడు రోజులుగా ఆయిల్ కంపెనీల నుం చి సరఫరా నిలిచిపోవడంతో ఒక్కో డీలర్ దగ్గర సగటున 40-50 మధ్యలోనే కమర్షియల్ సిలిండర్లు ఉన్నాయి. ఇవి 2 రోజుల వరకే వస్తాయి. ఈ క్రమంలో అధికారులు నిబంధనలను గట్టిగా అమలు చేస్తున్నారు. విజయవాడలో స్టార్ హోటల్స్ నిర్వాహకులు పైపుగ్యాస్ వినియోగించడం వల్ల ప్రస్తుతానికి ఇబ్బంది లేదు. బడ్జెట్ హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కట్టెలను వినియోగించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. స్ట్రీట్ ఫుడ్ నిర్వాహకులకు ఆ అవకాశం లేదు. 3 రోజులుగా కమర్షియల్ గ్యాస్ సరఫరాను నిలిపివేసిన కంపెనీలు, తాజాగా విద్యాసంస్థలు, ఆస్పత్రులకు మాత్రమే సరఫరా చేస్తామని స్పష్టం చేశాయి. అత్యవసర కేటగిరీలో ఇంకా ఏమైనా ఉంటే.. కంపెనీల దృష్టికి తీసుకురావచ్చని చెప్పినట్టు ఉమ్మడి కృష్ణాజిల్లా ఆయిల్ కోఆర్డినేటర్ రాజశేఖర్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు.

దాచిన సిలిండర్లు స్వాధీనం

గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా నిల్వచేసిన వారిపై పౌర సరఫరాల అధికారులు దాడులు ప్రారంభించారు. విజయవాడలోని పలు హోటళ్లలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. మధురానగర్‌లోని ఓ హోటల్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని హోటళ్ల తనిఖీలు జరిగాయి.

పెళ్లిళ్లకు కట్టెల పొయ్యిలపై వంటకాలు

గొల్లప్రోలు: పెళ్లిళ్ల సీజన్‌లో ఘుమఘుమలతో నిండాల్సిన వంటశాలలు పొగ చూరుతున్నాయి. సాధారణంగా పెళ్లిళ్లలో అన్ని రకాల వంటకాలను గ్యాస్ స్టవ్‌లపై తయా రు చేస్తుంటారు. అయితే, గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ల వినియోగంపై ఆంక్షలు రావడం, వాణిజ్య సిలిండర్ల సరఫరా నిలిపివేసిన నేపథ్యంలో, కట్టెల పొయ్యిలు ఇప్పుడు దర్శనమిస్తున్నాయి. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణంలోని ఓ కమ్యూనిటీ హాలులో బుధవారం వివాహం జరిగింది. ఈ పెళ్లికి ఆరుబయట కట్టెల పొయ్యిలు వేసి వంటలు పూర్తి చేశారు.

రెస్టారెంట్లకు ప్రతి సోమవారం సెలవు

స్టార్ హోటల్స్ సంఘం అధ్యక్షుడు ఆర్వీ స్వామి వెల్లడి

గ్యాస్ సిలిండర్ల కొరతతో రాష్ట్రంలోని హోటళ్ల నిర్వహణ భా రంగా మారిందని ఏపీ స్టార్ హోటల్స్ సంఘం అధ్యక్షుడు ఆర్వీ స్వామి మీడియాకు వెల్లడించారు. "గ్యాస్ కొరతతో పాటు పెరుగుతున్న నిర్వహణ ఖర్చులతో హోటళ్లు నడపడం కష్టంగా మారింది. గ్యాస్ వినియోగాన్ని తగ్గించాలని నిర్ణయించాం. జొమాటో, స్విగ్గీ వంటి ఆన్‌లైన్ ఆర్డర్లను త్వరలో నిలిపివేస్తాం. ప్రతి సోమవారం రెస్టారెంట్‌లకు వీక్లీ హాలిడే ప్రకటిస్తాం. కర్ణాటక తరహాలో హోటళ్లలో కేవలం టీ, కాఫీలే విక్రయించే పరిస్థితి ఏపీకి రాబోతుంది. రాత్రి 10 గంటల వరకే రెస్టారెంట్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లను నడిపేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని తెలిపారు.

క్రైం కౌంటర్ కృష్ణా

# డ్రగ్స్ పై వ్యతిరేకర్యాలీ విజయవంతం...




## భారీగా పాల్గున్న విద్యార్థిని విద్యార్థులు..

**ఎన్టీఆర్ జిల్లా,కంచికచర్ల,మార్చి 12(క్రైంకౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** నేటి యువత మత్తు పదార్థాలను అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు పేర్కొన్నారు. వై బ్రాంట్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ వారి సౌజన్యంతో నందిగామ నియోజకవర్గ కోఆర్డినేటర్స్ జిల్లేపల్లి బుజ్జిబాబు మంద పుల్లమ్మ వారి ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణ జాతీయ రహదారిపై డ్రగ్స్ పైవ్యతిరేక ర్యాలీ ని పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులతో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంచికచర్ల నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి బాబు, శ్రీదేవి నందిగామ రూరల్ సీఐ చవాన్ కంచికచర్ల ప్రొబిషన్ సిఐ అశ్రుపునీసాబేగం ప్రభుత్వ వైద్యాధికారిని మాధురి విజయవాడ పార్లమెంట్ కమిటీ సభ్యులు వేమవెంకట్రావు మీడియా అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావుజనసేన నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు ఎస్ఐలు విశ్వనాథ్ నరేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు విచ్చేసిన కోగంటి బాబు మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ఉండాల్సిన నేటి యువత డ్రగ్స్ భారీ నాపడి తమ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలా చేసుకుంటే మీ కుటుంబ గౌరవం పోతుందని అందువల్ల డ్రగ్సును వీడని నాడాలని కోగంటి యువతకు హితవు పలికారు. నందిగామ రూరల్ సిఐ చవాన్ మాట్లాడుతూ యువతలోచైతన్యంపెరిగితేనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు. డ్రగ్స్ పట్ల యువత మొగ్గు చూపితే వారి జీవితాలు చీకటి మయంగా మారడమే కాక జైలు జీవితాలను అనుభవించాల్సి వస్తుందనిసిఐ అన్నారు. అందుకు ప్రతి ఒక్క యువతడ్రగ్స్ పట్ల అవగాహన తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. కంచికచర్ల ప్రొబిషన్ సిఐ అశ్రునిసా బేగం మాట్లాడుతూ డ్రగ్స్ ఒక క్షణిత మత్తు పదార్థమే ఇస్తుందని కానీ జీవితాంతం బాధను మిగులుస్తుందని హెచ్చరించారు. ఏఎంసి నందిగామ చైర్మన్ పిట్ల శ్రీదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి చదువు వంటి సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులు పై ఉందన్నారు. విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చిన్న వయసు నుంచి డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని విద్యతో పాటు మానవ విలువలు సామాజిక



బాధ్యతలను పెంపొందించడంలో ప్రతి పాఠశాల నందు నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మీడియా అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాల పై అలవాటు పడి తే వారి పరిస్థితి చాలా ప్రమాదకరంగా మారుతుందన్నారు. ఆ తర్వాత కుటుంబానికి సమాజానికి ఎంతో చెడు వాటిల్లుతుందని అని తెలిపారు. అందుకేడ్రగ్స్ కు అడ్డుకట్ట వేసి నేటి యువతను కాపాడుకుందామని గంగిరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఈ ర్యాలీ నందు విద్యార్థిని విద్యార్థులు ఫ్లెక్ కార్డ్స్ తో పాటు100 అడుగుల జాతీయ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించడం విశేషం ఈ ర్యాలీ నెహ్రూ సెంటర్ నుంచి బయలుదేరి సెంట్రల్ బ్యాంకు వరకు వెళ్లి ఆల్ఫా హోటల్ జాతీయ రహదారిపై విద్యార్థిని విద్యార్థులు 100 అడుగుల జాతీయ త్రివర్ణ పతాకంతోమానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని నరసింహారావు పొట్లూరి రాఘవ(నాని) మల్నేడి వాసు మండల టిడిపి ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్.బుడ్డి సూర్య ప్రకాష్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీ కోపూరు ఫణిపుల్లగూర బాబు వాసు బర్రె నన్నపనేని వెంకటేశ్వరరావు కృష్ణ కంచి చర్ల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు దోప్పలపూడి ప్రభాకర్ నగరికంటి ఏసోబు బాణావత్ సైదులు ఓర్సు రాజేష్ ఏఎన్ఎం ఆశ వర్కర్ తో పాటుఏకత్వ అక్షర చైతన్య కాలేజీ విజయ రాణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం జగన్ ఎత్తిన జెండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..

## ఘనంగా వై ఎస్ ఆర్ సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, మార్చ్ 12(క్రైం కౌంటర్ డెస్క్):** డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల ఊపిరితో అట్టడుగునా పేద బడుగు బలహీన వర్గాల గుండెచప్పుడుతో నేనున్నానంటూ 2011 మార్చి 12 వ తేదీ నాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలు ఒక్కసారిగా పురుడు పోసుకొని ప్రతి పేద ప్రజల నోటి వెంట వచ్చిన పేరే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.ఆనాటి నుంచి 16 సంవత్సరాల ఈ ప్రయాణంలో అనేక పోరాటాలను అనేక విజయాలను పొందుకుంటూ పేద బడుగు బలహీన వర్గాల హృదయాలను గెలుచుకుంటూ ముందుకు వెళ్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్క కార్యకర్త మరొకనవసంతం ల అంగరంగ వైభవంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో

ముఖ్యఅతిథిగా పాల్గొన్న, మాజీమంత్రి మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ప్రతి పేద బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పడిన ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో నుంచి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నుంచి ప్రపంచ దేశాల నలుమూలలా కూడా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, తనయుడు రూపొందించిన నవరత్నాలను సామాన్య ప్రజలకు అట్టడుగున ఉన్న పేద బడుగు బలహీన వర్గాల కు ఏ విధంగా అందించాడు అందిస్తున్నాడు అనే విధంగా ప్రపంచ దేశాలు ఒక్కసారిగా ఉలిక్కిపాటుతో రాష్ట్రం వైపు చూసే విధంగా నవరత్నాలను అందించిన ఘనత అని వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఘనతఅని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి వైయస్సార్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సానుభూతిపరులకు అభిమానులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం మండల అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జిలు గ్రామల అధ్యక్షులు కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు వార్డు ఇన్చార్జిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ మూడో ఇన్స్టాల్మెంట్ రుణాన్ని రైతులకి ఎప్పుడు విడుదల చేస్తారు?

**మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్రం ప్రకటించిన పీఎం కిసాన్ పథకంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకి ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు, పథకాన్ని అమలు చేయకుండా రైతులను నిండా ముంచేశాడని వైయస్ఆర్సీపీ వ్యవసాయం, రైతు సంక్షేమం ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ నాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకానికి మొదటి ఏడాది పూర్తిగా ఎగనామం పెట్టిన చంద్రబాబు రెండో ఏడాది మార్చి నెల వచ్చినా మూడో ఇన్స్టాల్మెంట్ ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నాడని చెప్పారు. మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ నుంచి ప్రధాని చేతుల మీదుగా 13వ తేదీన పీఎం కిసాన్ కింద 22వ ఇన్స్టాల్మెంట్ నిధులు విడుదల చేస్తున్నట్టు ప్రకటన వచ్చినా ఎక్కడా అన్నదాత సుఖీభవ ప్రస్తావన లేదన్నారు. వైయస్ఆర్సీపీ హయాంలో 53.58 లక్షల మంది రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేశామని కూటమి ప్రభుత్వం మాత్రం కేవలం 46.86 లక్షల మంది రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేస్తోందని ఆక్షేపించారు.

# హైటెక్ అవినీతి..!

**హైటెక్ అవినీతి..!టౌన్ ప్లానింగ్‌లో ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లంచాలు**

**ఏసీబీ అధికారుల ఆశ్చర్యం.. 3.54 లక్షల నగదు సీజ్**




**అమరావతి, ఒంగోలు క్రైం, శ్రీకాకుళం, మార్చి 12** లంచం డిమాండ్ చేయడం... ఇచ్చిన సొమ్ముని దొంగచాటుగా జేబులో వేసుకోవడం.. పాత పద్ధతి..! ఇప్పుడంతా డైరెక్ట్. లంచాల సొమ్మును కూడా ఆన్‌లైన్‌లోనే వసూలు చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు విస్తృత సోదాలు చేపట్టింది. 12 మున్సిపల్ కార్పొరేషన్లు, విశాఖపట్నంలోని 3 జోనల్ కార్యాలయాల్లో జరిపిన సోదాల్లో భారీగా అక్రమాలను ఏసీబీ అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ ఉద్యోగుల వద్ద అనధికారికంగా ఉన్న రూ.2.97 లక్షల నగదు, అలాగే కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించే ముగ్గురు ప్రైవేటు వ్యక్తుల వద్ద రూ.57 వేలను స్వాధీనం చేసుకున్నారు.

కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం

నగరపాలక సంస్థల్లో అవినీతిపై మంగళవారం ఉదయం నుంచి ఆకస్మిక సోదాలకు దిగిన ఏసీబీ బుధవారం సాయంత్రం వరకూ వాటిని కొనసాగించింది. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకూ 13 కార్పొరేషన్లలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. విశాఖపట్నం కార్యాలయాల్లో కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ అనుమతుల డేటా, ఫీజు వసూలు రశీదులు, అనుమతుల పెండింగ్ ఫైళ్లు, అనుమానాస్పద రికార్డులు, డైరీలు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లలో భద్రపరిచిన డేటా, పెన్ డ్రైవ్‌లు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లో నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో ప్రైవేటు భవనాల నిర్మాణానికి అనుమతులిచ్చినట్లు ఏసీబీ గుర్తించింది. విశాఖలో ఎక్కువగా డ్రైనేజీ కాల్వలపై నిర్మాణాలకు అధికారులు అనుమతులిచ్చినట్లు ఏసీబీ గుర్తించింది.

వేలల్లో దరఖాస్తుల పెండింగ్..

రాష్ట్రంలోని పలు మున్సిపల్ కార్పొరేషన్లలో 80 భవనాలకు అనుమతి ధరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా నిర్మాణాల్లో ఉల్లంఘనలకు అవినీతి అధికారులు అనుమతులిచ్చినట్లు ఏసీబీ గుర్తించింది. బిల్డింగ్ పెనాల్టీ స్కీమ్(బీపీఎస్) కింద నగర కార్పొరేషన్లలో 22వేల దరఖాస్తులు వస్తే అందులో 16 వేలకు పైగా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్ఆర్ఎస్) కింద 15,500 దరఖాస్తులు రాగా 8,500 పెండింగ్‌లో పెట్టారు. గుంటూరు మున్సిపాలిటీలో పలువురు దరఖాస్తుదారుల నుంచి ఇంపాక్ట్ ఫీజు రూ.2.28 కోట్లు తక్కువగా వసూలు చేసినట్లు బయట పడింది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కృష్ణా నదితో పాటు బందరు, ఏలూరు, కృష్ణా కాల్వలపై 4,700 అక్రమ నిర్మాణాలున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఏసీబీ అధికారులు చెప్పారు. పలు చోట్ల టౌన్ ప్లానింగ్ సిబ్బంది పెండింగ్ దరఖాస్తుదారుల నుంచి గూగుల్ పే, ఫోన్ పే ఇతర డిజిటల్ లావాదేవీల ద్వారా లంచాలు వసూలు చేసినట్టు గుర్తించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా 9440440057కు సమచారం ఇవ్వాలని ఏసీబీ డీజీ అతుల్ సింగ్ సూచించారు. ఒంగోలు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో టౌన్ ప్లానింగ్ అధికారి, సూపర్‌వైజర్‌తోపాటు సిబ్బంది ఫోన్‌లలో రూ.50లక్షలకుపైగా లావాదేవీలు నడిచినట్లు గుర్తించారు.

# ప్రజల పక్షాన వైసీపీ తరపున ప్రభుత్వంపై పోరాటం చేస్తాం

**మార్చి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనంతపురం జిల్లా, సింగనమల నియోజకవర్గంలో వైయస్ఆర్సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్ పాల్గొని వైయస్ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేసిన నాయకుడు జగన్ అని ప్రశంసించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల, ప్రతిపక్షాల పట్ల అరాచకాలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జగన్ నాయకత్వంలో ప్రజల పక్షాన వైయస్ఆర్సీపీ పోరాటం కొనసాగిస్తోందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు.


క్రైం కౌంటర్ సినిమా

శుక్రవారం 13 మార్చి 2026



# త్రిష సంచలన కామెంట్స్..

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి, సంగీత విడాకుల విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. తన భర్తతో విడాకులు కావాలంటూ సంగీత చెంగల్పట్టు కుటుంబ సంక్షేమ కోర్టులో డివోర్స్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. విజయ్ కు ఒక నటితో ఎఫైర్ ఉందని ఆమె ఆరోపించింది. వీరిద్దరి విడాకుల కేసు ఏప్రిల్ లో విచారణకు రావాలంటూ ఇదివరకు విజయ్ కు నోటీసులు జారీ చేసింది కోర్టు. మరోవైపు విజయ్, సంగీత విడాకుల విషయంలో త్రిష పేరు ఎక్కువగా వైరలవుతుంది. ఇటీవలే ఘా+ూ సినిమాస్ గ్రూప్ యజమాని కల్పతి ఎస్. సురేష్ కుమారుడు రిసెప్షన్ వేడుకకు విజయ్, త్రిష కలిసి ఒకే రంగు దుస్తులలో హాజరుకావడం ఈ వార్తలకు మరింత బలం చేకూరింది.అయితే ఈ విషయాలపై విజయ్, త్రిష ఇప్పటివరకు స్పందించలేదు. కానీ గతంలో ఓ ఇంటర్వ్యూలో త్రిష చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. 2016లో ఓ ఇంటర్వ్యూలో త్రిష మాట్లాడుతూ.. “ఈ లైఫ్ నాది.. అలాగే నేను అతడితో జీవితాన్ని గడపబోతున్నానని నేను భావిస్తున్నప్పుడు చాలాసార్లు ఆలోచిస్తాను. నాకు విడాకులపై నమ్మకం లేదు. పెళ్లి తర్వాత నేను ఎప్పటికీ విడాకులు తీసుకోను. అందుకే పెళ్లి చేసుకునే ముందే నేను 100 సార్లు ఆలోచిస్తాను. నేను ఎవరినీ బాధపెట్టాలని అనుకోవడం లేదు. ఎవరినీ బాధపెట్టి నేను సంతోషంగా జీవించాలని అనుకోను. నా చుట్టూ చాలా మంది తప్పుడు కారణాల వల్ల వివాహం చేసుకున్నారని నాకు తెలుసు. అందుకే వారు సంతోషంగా ఉండడం లేదు. నాకు అలాంటి లైఫ్ వద్దు. పెళ్లి అనేది మరో విషయం.. ముందు నాకు నచ్చిన వ్యక్తిని నేను ప్రేమిస్తాను. ఆతర్వాత అతడి చేతులు పట్టుకుంటాను. నా జీవితానికి సంబంధించిన వ్యక్తిని నేను కలుస్తాను. ఆ విషయం నాకు కచ్చితంగా తెలుసు” అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం త్రిషకు సంబంధించిన ఓల్డ్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతుంది.ఇదిలా ఉంటే.. ఇటీవల త్రిష గురించి నటుడు పార్తిబన్ చేసిన కామెంట్స్ తీవ్ర కలకలం రేపాయి. ఈ కుందావై కొన్ని రోజులు ఇంట్లోనే ఉండాలి.. ఆమె ఇంట్లో ఉంటే అసలు ఏలాంటి సమస్యలు రావు అని అన్నారు. ఆయన కామెంట్స్ పై త్రిష తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.





# ఉక్కులాంటి బలం.. ఆరోగ్యానికి ఆరోగ్యం..

మినప సున్నుండలు.. నల్ల మినుములతో తయారుచేసే బలవర్ధకమైన, ఆరోగ్యకరమైన సాంప్రదాయ పిండి వంటకం.. ఇవి రుచికరంగా ఉండటమే కాకుండా, శారీరక శక్తిని, ఆరోగ్యాన్ని పెంపొందించడంలో గొప్పగా సహాయపడతాయి. ముఖ్యంగా పిల్లలకు బలాన్నిచ్చి, పెద్దలలో నడుము నొప్పి, కాళ్ళ నొప్పులు, నీరసం వంటి సమస్యలను తగ్గించడానికి సున్నుండలు చాలా ఉపయోగపడతాయి. మినప లడ్డులో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఆరోగ్యకరమైన సాంప్రదాయ లడ్డూల్లో.. మినపప్పు, బెల్లం, నెయ్యి ఉండటం వల్ల, ఇవి ఎముకల బలానికి, జీర్ణక్రియకు, చిన్న పిల్లల ఎదుగుదలకు, నడుము నొప్పి తగ్గడానికి చాలా మంచిది. ఇవి యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి.. ఇవి తక్షణ శక్తిని అందివ్వడంతోపాటు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

ఈ మినపలడ్డు బాలింతలకు నడుము నొప్పి తగ్గించి, బలాన్ని ఇస్తుంది. పిల్లల ఎదుగుదలకు, జ్ఞాపకశక్తికి మంచిది. అంతేకాకుండా.. గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. అంతేకాకుండా.. కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతుంది. ఎముకల బలానికి సహాయపడుతుంది. బెల్లం సున్నండలు తీసుకోవడం వల్ల రక్త హీనత సమస్య కూడా దూరమవుతుంది.

మినప సున్నుండల తయారీ ఇలా..

సున్నుండలు తయారుచేయడానికి నల్ల మినుములను మాత్రమే ఉపయోగించడం మంచిది. సుమారు ఒకటిన్నర కిలోల నల్ల మినుములను తీసుకుని, వాటిని ఒకేసారి లేదా కొన్ని కొన్ని భాగాలుగా విడదీసి వేయించుకోవాలి. స్టవ్ ను సిమ్ లో లేదా మీడియం ఫ్లేమ్ లో పెట్టి ఐదు నుండి పది నిమిషాల పాటు వేయించుకోవాలి. మినుములు మంచి సువాసన వచ్చి, రంగు మారిన తర్వాత ఒక గిన్నెలోకి తీసుకుని చల్లార్చాలి. ఈ విధంగా మిగిలిన మినుములను కూడా వేయించుకోవాలి. ఇలా వేయించడం వల్ల సున్నుండలు రుచికరంగా ఉండటంతో పాటు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.

వేయించిన మినుములను మర పట్టి లేదా మిక్సీలో మెత్తటి పొడిగా చేసుకోవాలి. అదే విధంగా, ఒకటిన్నర కిలోల బెల్లంను కూడా తీసుకుని.. పాకం తయారు చేసుకోవాలి. తురిమిన బెల్లం, నెయ్యి కలిపి ఈ లడ్డూలు తయారు చేసుకోవాలి.. పాకం లేదా బెల్లం, మినప పొడిని పొడిని ఒక పెద్ద పాత్రలో వేసి, ఉండలు లేకుండా చేత్తో లేదా గరిటెతో బాగా కలపాలి. ఇది సున్నుండల తయారీలో ముఖ్యమైన దశ, ఎందుకంటే పొడులు సమానంగా కలవకపోతే ఒక దగ్గర తీపి ఎక్కువగా, ఇంకో దగ్గర తక్కువగా ఉండవచ్చు.

పొడులు బాగా కలిపిన తర్వాత, కొద్దికొద్దిగా వేడి చేసిన నెయ్యిని కలుపుతూ సున్నుండలను చుట్టుకోవాలి. నెయ్యి వేడిగా ఉంటే ఉండలు చక్కగా వస్తాయి. నెయ్యి కూడా తక్కువ పడుతుంది. మీకు నచ్చిన పరిమాణంలో సున్నుండలను తయారు చేసుకోవచ్చు. కావాలనుకుంటే, సువాసన కోసం యాలకుల పొడిని కూడా కలుపుకోవచ్చు.. అయితే కలపకపోయినా రుచి బాగుంటుంది. ఇలా తయారుచేసిన సున్నుండలను నిల్వ ఉంచుకుని, రోజుకు ఒకటి లేదా రెండు తినడం ద్వారా శారీరక బలాన్ని పొందవచ్చు.



# సమ్మర్‌లో బాడీని కూల్‌గా ఉంచే 7 రకాల పండ్లు!

వేసవి కాలం వచ్చిందంటే చాలు, భానుడి భగభగలకు శరీరం విలవిలలాడుతుంది. కేవలం చల్లని నీళ్లు తాగడం లేదా ఏసీ గదుల్లో ఉండటం వల్ల మాత్రమే శరీరానికి ఉపశమనం లభించదు. ఎండలు పెరిగే కొద్దీ మన శరీరానికి నీటి అవసరం కూడా పెరుగుతుంది. ప్రకృతి ప్రసాదించిన కొన్ని రకాల పండ్లు మనల్ని కేవలం చల్లబరచడమే కాకుండా, శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు, విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. ఈ వేసవిలో మీ ఆహారంలో తప్పనిసరిగా ఉండాల్సిన 7 రకాల హైడ్రేటింగ్ పండ్లు ఏవో తెలుసుకుందాం..

పుచ్చకాయ వేసవి అంటేనే పుచ్చకాయ! ఇందులో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. దాహాన్ని తీర్చడంతో పాటు విటమిన్ ఎ, సి, లైకోపీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి, చర్మ రక్షణకు ఎంతో మేలు చేస్తుంది. ముక్కలుగా కోసుకుని లేదా పుదీనాతో కలిపి జ్యూస్‌లా తీసుకుంటే చాలా బాగుంటుంది.

కర్బూజాదీనిని కాంటాలోప్ అని కూడా పిలుస్తారు. ఇందులో నీటి శాతంతో పాటు ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా ఉంటాయి, ఇవి ఎండలో మన శక్తి తగ్గకుండా చూస్తాయి. పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉండే ఈ పండును స్మూతీలలో కూడా వాడుకోవచ్చు.

మామిడి పండుపండ్లలో రాజు అయిన మామిడి పండు కేవలం రుచికే కాదు, హైడ్రేషన్ కోసం కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్, విటమిన్ సి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మిల్క్ షేక్స్ కంటే కూడా పండును నేరుగా తినడం వల్ల ఎక్కువ పోషకాలు అందుతాయి.

అనాస పండుపైనాపిల్‌లో నీటి శాతంతో పాటు ‘బ్రోమెలైన్’ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మంటను తగ్గించడానికి, జీర్ణక్రియకు సహాయపడుతుంది. మధ్యాహ్నం స్నాక్స్‌లా తీసుకుంటే ఇది చాలా రిఫ్రెషింగ్‌గా ఉంటుంది.

బొప్పాయి బొప్పాయిలో నీరు, విటమిన్ ఏ, సి, ఈ సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే ‘పాపైన్’ అనే ఎంజైమ్ వేసవిలో వచ్చే జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో దీనిని తీసుకోవడం ఉత్తమం.

# ఫెయిల్యూర్ అంటూ ఛీకొట్టారు.. కట్‌చేస్తే.

భారత టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బీసీసీఐ ప్రతిష్టాత్మక నామన్ అవార్డ్స్‌లో ‘క్రికెటర్ ఆఫ్ ది ఇయర్’ అవార్డు అందుకోనున్నట్లు సమాచారం. తన స్థిరమైన బ్యాటింగ్ ప్రదర్శనలతో గిల్ గత కొంతకాలంగా భారత జట్టుకు కీలక ఆటగాడిగా నిలుస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అతని రికార్డులు, ముఖ్యంగా టెస్ట్ , వన్డేల్లో చేసిన పరుగులు ఈ అవార్డు దక్కడానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు.

రాహుల్ ద్రవిడ్‌కు జీవిత సాఫల్య పురస్కారం..

బీసీసీఐ నామన్ అవార్డ్స్‌లో మాజీ భారత కెప్టెన్, కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు ‘కోల్ సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు’ ఇవ్వనున్నట్లు సమాచారం. భారత క్రికెట్‌కు ఆటగాడిగా, కోచ్‌గా చేసిన సేవలకు గుర్తింపుగా ఈ గౌరవాన్ని ఆయనకు అందించనున్నారు. క్రికెట్ ప్రపంచంలో ద్రవిడ్‌కు ఉన్న గౌరవాన్ని ఇది మరోసారి నిరూపిస్తుంది.

ఇతర ఆటగాళ్లకు కూడా అవార్డులు..

ముంబైకి చెందిన యువ ఆటగాడు అయుష్ మత్రే దేశీయ లిమిటెడ్ ఓవర్ల క్రికెట్‌లో అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసినందుకు ‘లాలా అమర్‌నాథ్ అవార్డు’ అందుకోనున్నాడు. అలాగే భారత మహిళల క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్‌కు కూడా జీవిత సాఫల్య పురస్కారం ఇవ్వాలని బీసీసీఐ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.టీమిండియాకు బీసీసీఐ భారీ బహుమతి..

టీ20 వరల్డ్ కప్ 2026 విజయం తర్వాత బీసీసీఐ భారత జట్టుకు రూ.131 కోట్ల భారీ క్యాష్ రివార్డ్ ప్రకటించింది. ఇది భారత క్రికెట్ చరిత్రలో జట్టుకు ప్రకటించిన అతిపెద్ద బహుమతిగా నిలిచింది. ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది, సెలెక్టర్లకు ఈ బహుమతి అందజేయనున్నారు.

టీ20 వరల్డ్ కప్‌లో భారత్ చారిత్రక విజయం..

అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై భారత్ 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సంజూ శాంసన్ 89 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, జస్ప్రీత్ బుమ్రా నాలుగు వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్ మూడోసారి టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. అలాగే వరుసగా రెండోసారి టైటిల్‌ను కాపాడుకున్న జట్టుగా చరిత్ర సృష్టించింది.



# ఆ తోపును తప్పించడం నా తప్పే..

టీ20 వరల్డ్ కప్ 2026 సమయంలో భారత జట్టు తీసుకున్న ఒక కీలక నిర్ణయం అప్పట్లో చర్చనీయాంశమైంది. దక్షిణాఫ్రికాతో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను జట్టులోంచి తప్పించారు. ఆ మ్యాచ్‌లో అతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నారు. అయితే ఈ వ్యూహాత్మక నిర్ణయం భారత జట్టుకు అనుకూలంగా మారలేదు. దక్షిణాఫ్రికా చేతిలో భారత్ భారీ ఓటమి చవిచూసింది. ఇదే టీమిండియాకు టోర్నమెంట్‌లో వచ్చిన ఏకైక పరాజయం.

“అక్షర్ కోపంగా ఉండటమే సహజం”..

ఈ నిర్ణయంపై తాజాగా స్పందించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన తప్పును అంగీకరించారు. అక్షర్ పటేల్ ఆ నిర్ణయంతో చాలా కోపంగా ఉన్నారని ఆయన తెలిపాడు. “అతను కోపంగా ఉండటం సహజమే. అతను అనుభవజ్ఞుడైన ఆటగాడు, ఐపీఎల్ ఫ్రాంచైజీకి నాయకత్వం వహిస్తున్నాడు. అలాంటి ఆటగాడిని తప్పించడం వల్ల అతనికి బాధ కలగడం సహజం” అని సూర్యకుమార్ తెలిపాడు.

అక్షర్‌కు క్షమాపణ చెప్పిన సూర్యకుమార్..

మ్యాచ్ ముగిసిన తర్వాత అక్షర్ పటేల్‌తో మాట్లాడి తన నిర్ణయంపై క్షమాపణ చెప్పానని సూర్యకుమార్ వెల్లడించారు. “నేను అతనికి నా తప్పు అని చెప్పాను. జట్టు ప్రయోజనం కోసం తీసుకున్న నిర్ణయం అయినప్పటికీ అది సరైనది కాలేదు. నేను క్షమాపణ కోరాను. అది కాస్త కఠినమైన సంభాషణ అయినప్పటికీ అక్షర్ చాలా పరిపక్వంగా స్పందించాడు” అని తెలిపాడు.వరల్డ్ కప్ విజయం అక్షర్‌కు భావోద్వేగ క్షణం..

టీ20 వరల్డ్ కప్ 2026లో భారత జట్టు టైటిల్ గెలవడం అక్షర్ పటేల్‌కు ఎంతో భావోద్వేగ క్షణంగా మారింది. తన చిన్న కుమారుడు హక్ష్ స్టేడియంలో ఉండి తన ఆటను తొలిసారి చూశాడని అక్షర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. చిన్నప్పటి నుంచి వరల్డ్ కప్ గెలవడం తన కల అని, ఆ రోజు తన జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని పేర్కొన్నాడు.

ఫైనల్లో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం..

అహ్మదాబాద్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ 255 పరుగుల భారీ స్కోరు చేసింది. అభిషేక్ శర్మ వేగవంతమైన అర్ధశతకం, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ కీలక ఇన్నింగ్స్‌తో జట్టు భారీ స్కోరు సాధించింది. తర్వాత బౌలింగ్‌లో అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్‌ను 159 పరుగులకు ఆలౌట్ చేశారు. దీంతో భారత్ 96 పరుగుల తేడాతో విజయం సాధించి వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్ గెలిచింది.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In